**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.15 .10.2018.**

# పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సాంస్కృతిక వాయిద్యాల ప్రదర్శన (పోలీస్ బ్యాండ్)

అక్టోబర్ 21వ తేదీకి భారత దేశ పోలీసు చరిత్రలో ఒక ప్రాధాన్యత ఉంది. శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల ధన, ప్రాణ రక్షణ కోసం ఉగ్రవాదులు, మావోయిస్టులు, సంఘ విద్రోహ శక్తుల దాడుల్లో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అసువులు బాసిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఈ రోజు. 1959 అక్టోబరు 21న చైనా దురాక్రమణదారులను ఎదుర్కొంటూ లడక్‌లోని "హాట్‌స్ప్రింగ్" ప్రాంతంలో త్యాగాలే స్ఫూర్తిగా, దేశ భద్రతే లక్ష్యంగా 10 మంది సెంట్రల్ రిజర్వు పోలీస్ ఫోర్సు జవాన్లు తుది శ్వాస వరకు వెన్ను చూపకుండా శత్రువులతో వీరోచితంగా పోరాడి దేశంకోసం ప్రాణత్యాగం చేసి అమరులైయ్యారు. ఆ రోజు నుండి ప్రతీ సంవత్సరం అక్టోబరు 21వ తేదీన దేశ వ్యాప్తంగా అమర జవానుల సంస్మరణ దినంగా జరుపుకుంటున్నాము.

విధి నిర్వహణలో అశువులు బాసిన అమర పోలీసు వీరుల సంస్మరణా దినోత్సవం సందర్భంగా, విజయవాడ నగర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొద్ది రోజులుగా వారోత్సవాలను నిర్వహిస్తూ పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా ది.15.10.18న ప్రకాశం బ్యారేజీ యాప్రాన్ వద్ద చక్కటి లయబద్ధమైన సాంస్కృతిక వాయిద్యాల ప్రదర్శనను ఎ.పి.ఎస్.పి ఆర్.ఐ శ్రీ సుబ్రహ్మణ్యం గారి బృందం (పోలీస్ బ్యాండ్) నిర్వహించిడం జరిగింది. వీటితో పాటుగా సిల్వర్‌స్టార్ గారి మిమిక్రి, వివిద కళాకారుల పాటలు ఆహుతులను అలరించడం జరిగింది.

ఈ సందర్భంగా విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు మాట్లాడుతూ దేశంలో పోలీసు దళాలన్నీ విధి నిర్వహణలో అమరులైన పోలీసు మిత్రులకు నివాళి అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపినారు. 1959 అక్టోబర్ 21 నాటి సంఘటన మొదలు నేటి వరకు ప్రజల కోసం, శాంతి స్థాపన కోసం అనేక సందర్భాల్లో మన పోలీసు మిత్రులు ప్రాణాలు బలిపెడుతూనే ఉన్నారాని, నిరంతరం రక్తం చిందిస్తూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారని, ఈ సందర్భంగా వారిని స్మరించుకుంటూ ఎన్నోకార్యక్రమాలు చేపట్టం జరిగిందని, ఈ వారం రోజుల పాటు వకృత్వం, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు, ఓపెన్ హౌస్ కార్యక్రమం, రక్తదాన కార్యక్రమాలు, మెడికల్ క్యాంపులు, అమరవీరుల కుటుంబాలను సందర్శించడం వంటి కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్, ఎ.పి.ఎస్.పి డిఐజి శ్రీ గోగినేని శ్రీనివాస్, విజయవాడ క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, లా&ఆర్డర్ డిసిపి-1 శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, ట్రాఫిక్ డిసిపి శ్రీ రవిశంకర్ రెడ్డి, లా&ఆర్డర్ ఏడిసిపి-2 శ్రీ నవాబ్‌జాన్, ట్రాఫిక్ ఏడిసిపి శ్రీ టి.వి.నాగరాజు, సీటీ స్పెషల్ బ్రాంచ్ ఏడిసిపి శ్రీ ఎల్.టి.చంద్రశేఖర్ మరియు పలువురు ఏడిసిపిలు, ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --